R.No.M 3152.

Estd. 1930

ఉగాది కానుక

# జమీన్ రైతు

# THE ZAMIN RYOT

THE ANDHRA NATIONAL KISAN WEEKLY, NELLORE. (S. I.)

సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 17
సంచిక 14 | బుధవారం - 3-4-46 - నెల్లూరు. | వెల 0—1—6



మాతా కస్తూరిబాయ్

ఇంక మనకు కానరాదండి....



మహదేవ్ దేశాయ్

కఠినమైన జైలులోనే కాలమందారు.



" యదాయదాహి ధర్మస్య
గ్లానిర్భవతి భారత
అభ్యుత్థాన మధర్మస్య
తదాత్మానం సృజామ్యహం"

వ్యంగ్యం :

# ★ నాటకకళంటే! ★

—ఆచార్య ఆత్రేయ.

నేను చాలా ఎరుగుదును. పెద్దపెద్ద మాటలుచెప్పి నన్ను బెదరగొట్ట ప్రయత్నించి ప్రయోజనంలేదు. ఎన్నో నాటకాలు వ్రాసాను, వేసాను, చూశాను. నా జీవితం అంతవరకూ ప్రతినిమిషం నాటకరంగానికి అంకితంచేసే సాగిపోయింది. అందుకే కళ, కళారాధన అని పెద్ద పేర్లతో బెదరగొట్టేవారిమాటలకు మోసపోకుండా మీకు నాటకకళ కిటుకు నాలుగు ముక్కల్లో చెప్పాలనుకున్నా. ఈసహాయంచేస్తున్నందుకు మీరందరూ నన్ను అభినందిస్తారుకదూ?

నాటక రచన:- ఇదేం మహా గొప్పపనికాదు. ఇంతకన్న సులభమైనపని వేరేదీలేదు యీ కాలంలో. 'నాటకాంతం సాహిత్యం' 'కావ్యేషునాటకం రమ్యం' మని మన పూర్వులన్నారని నాటకం వ్రాయటం సామాన్యమైన పనికాదని మిమ్మల్ని కొంత రదర గొడతారు. ఏం పరవాలేదు. వాళ్లంతా స్వార్థపరులు మీరు పైకిరావడం వాళ్లకిష్టంలేదు. మీరూ కవులు కావటం వాళ్లకు కనుకుట్టు. నాటకం వ్రాయాలంటే ఏం చేయాలి? ఏమీలేదు, ఒక అందమైన నాలుగు క్వయర్ల రూళ్ళ బౌండు నోట్ బుక్ కొనండి. మొదటి పేజీలో ఏమీవ్రాయకండి (ఇది సస్పెన్స్) రెండవ పేజీలో మీకునచ్చిన అందమైనపేరు ఏదైనాసరే [illegible]గా (మీచేతనైతే [illegible]నైనా) వ్రాయండి క్రిందిభాగంలో ఓ ప్రక్కగా, చిన్నదిగా, మీ పేరు (అసలు పేరు కాదు పెన్ నేమ్) వ్రాయండి. అంతే, ఇది నాటకరచనకు శుభప్రారంభం. కథ విషయం మీరద్దై [illegible]చించకండి. అసలు ఆలోచించి ప్రయోజనంలేదు. ఆలోచించితే తెగేదేమీలేదు. అందువల్ల ఏదోకథ- ముఖ్యంగా వుండాల్సిన లక్షణాలు కొన్నిచెప్తాగా, ఒక అందమైన అబ్బాయి, అమ్మాయి. వీరిద్దరు మంచి మహారాజులుగానేవుంటటం మంచిది. వీళ్లిద్దరిమధ్య ప్రేమను పుట్టించండి. పాతకాలంవరకైతే ఒక విలన్ అవసరం, ఇప్పుడా తంటాలేదు. యుద్ధఫలితంగా అడవాళ్లకరువైనారు కనుక ఇంకొక అమ్మాయిని ఆ అబ్బాయిమీదికి రెచ్చగొట్టితేచాలు. ఇక చూడండి నాటకంమజా.

మరవా, ఒకటి రెండు ప్రమాదాలు పెట్టితీరాలి. గండాలలో హీరో హీరోయిన్లకు గట్టిదెబ్బలు తగలవనేసత్యం మరవకండి. తగిలేదెబ్బకూడా సరిగ్గా నొసటిమీదే తగలాలి. కథంతాచెప్పాలంటే కాగితం కరువు-సరే కథకు ఇద్దరినీ అబ్బాయికికట్టండి-తరువాత వారితలపాడు ఇద్దరుపెళ్లాంతో వారిపాట్లువారిది. మనకెందుకు? లేదు ఒకరినిచంపండి. కాదు ఇద్దరినీ చంపండి. చంపడానికి మీకు దమ్ములులేకుంటే సన్యాసులను చేయండి, ఎప్పటికైనా మంచిది. మొదలు, కొస చెప్పాను-మధ్యకథ మీయిష్టం. మీరు ఏదైనా వ్రాయండి. ఒక్కమాట-ఈకాలంలో అక్కడక్కడ కొంచెం స్వాతంత్ర్యం, రైతు, కూలీ, విప్లవం, సామ్రాజ్యవాదం, ధనికవర్గం మొదలైన ముక్కలు, వుపన్యాసాలు, పాటలు దొర్లించటానికి మరిచిపోకండి. ఇకేం-ఏదివ్రాసినా నాటకం ఎందుకాదు?

నాటకం వేయటం:- వ్రాయటం యింత తేలికైనప్పుడు వేయటం మహాప్రమాదమా? అయితే వ్రాయటం ఒకరిపని, వేయటం పదుగురితోపని. అదే చిక్కు. అందరూ మీకుచెప్పినట్లల్లా వింటారనేనమ్మకం ఏముంది?—అందుచేత, నాటకం మీరు వ్రాసిందవటంచేత మీరే హీరోవేయండి. నాటకంలో మీరూహించిన హైలైట్స్ మీకుతప్ప మరెవ్వరికీ తెలిసే అవకాశంలేదనే గట్టినమ్మకం కలిగివుండండి హీరో మీరేఅయినప్పుడు ప్రక్కవాళ్లెవరైనా ఫర్వాలేదు. మీరే దర్శకత్వంవహించడం మంచిది. కనక మీరంటే గౌరవమున్నవాళ్ళనే తెచ్చుకోండి వేషాలకి.

సినిమాలొచ్చినతరువాత స్టేజి చాలామారిపోయిందని మీకెరిగిన సంగతే. కనుక సైడ, కింద, పక్కన, వెనక, వీలుంటే ఇంకాఎక్కడైనా సోకులు లైట్లు పెట్టండి. అన్నిటికీ రంగు రంగుల కాగితాల మునుగులు వుంచండి. నాటకం జరుగుతూండగా ఈ రంగులు మార్చి మార్చి వేస్తూండండి. మీరు హీరో వేసేవకంలో నాటకంలో ఒకటి రెండుసార్లయినా మీరూ హీరోయిన్ ముఖంలో ముఖంపెట్టుకుంటగా దీపాలన్నీఆర్పి స్పాట్ లైట్ వేసుకోండి. బిచ్చగాడు, సన్యాసి చాలా పాతబడిపోయినారుకనక వెనక పాట మాత్రం ఆకాశవాణిలా పాడించండి అరమనస్కం రెండుసార్లయినా. మీరు పాడుమనుష్యులైతే తప్పక ఒకడ్యూయెట్ వేసుకోండి హీరోయిన్తో. నాటకం వ్రాసేటప్పుడే ట్రిక్కుసీనులు ప్రవేశపెట్టండి. రంగుంతెరలు వేయండి, సైడ్ కర్టెనులు మార్పుకక్కర్లేదు.

సంగీతం:- హిందీ సినిమాలువచ్చి ఈకార్యం పేస్ యూటీ అయిపోయింది నాటకాలకు. ఏహిందీ సినిమానుంచో పాటతీసుకోండి. దీర్ఘానికి దీర్ఘం, హ్రస్వానికి హ్రస్వం అతికించి వేస్తూరాండి. పాట తయారు. అంతే. ఆర్కెస్ట్రాలేకుంటే యీకాలం నాటకం నిష్ప్రయోజనం. కనుక వీలున్నన్ని వాద్యాలు స్టేజిముందుపెట్టి పాట వినబడకపోయినా పర్వాలేదు దాటించండి. వచనం మధ్య మధ్యకూడా వాద్యాల మూలుగు అవసరం. 'టెంపో' సృష్టికి ఈవాద్యాలు చాలా సహాయపడతవని నవ్యనాటక కళావేత్తలు కృషిచేసి కనుక్కున్నారు.

అభినయం:- అమితసులభమైనపనియిది. సినిమా పోజులుమాత్రం కొన్ని పెట్టడం మరచిపోకండి. 'ప్రేమ' అనేపదం పదేపదే వస్తూంటుంది గనుక దానికుచ్చారణ హిందీ సినిమాలుచూచి అలవరచుకోండి.

ఊళ్లోకల్లా పెద్దఉద్యోగం ఆతనినో, ఆఫీసరునో ప్రార్థించి నాటకానికి ప్రెసైడ్ చేయమనండి. మొదలు కొస యీ నాటకంతోనేవున్నా మీ నాటకసంఘ అడ్రెస్, ఆశయం, చిన్నఉపన్యాసం తయారుచేయండి. అనుకూలపడితే 'సహాయార్థం' నాటకంవేయండి.

## నెల్లూరు నటకుల చరిత్ర

### విజ్ఞప్తి

సింహపురిసీమలో జనించి, నాటకకళారాధనలో నటకులుగా, ప్రదర్శకులుగా, కవులుగా, యంత్రగాండ్రుగా తమ జీవితములనర్పించి ఆంధ్ర నాటకకళకు అమోఘ సేవచేసిన, చేయుచున్న మహనీయుల జీవితగాథాసంగ్రహములను ఒక పుస్తకముగా ప్రకటించదలచియున్నాను. ఈ కార్యమునకు సింహపురి పురజనులు, పెద్దలు, నాకు కావలసిన సామగ్రిని, అట్టి మహనీయుల జీవిత విశేషములను, ఒసగి సహకారము చేయవలెనని ప్రార్థించుచున్నాను.

ఆచార్య ఆత్రేయ,
జమీన్‌రైతు - నెల్లూరు.

హీరోయిన్ ఎదట డబ్బు కొంచెం దర్జాగా ఖర్చుపెట్టండి. రిహార్సులలో దర్శకుడి దర్జా సిగరెట్లుకాల్చటం మరవకండి. పాతకాలంలా ప్రార్థనలు పాడకండి, ప్లేయర్లతోనో మరేవిధంగానో, నాటకంపేరు నటులపేర్లు, దర్శకునిపేరు సినిమాలోలా ప్రదర్శించండి. గంటలు, శంఖాలు, గింగురుమనిపించండి, నాటకం అయిన మరునటిరోజు పదిగంటలకు పైబడి రంగు పోకుండా స్నానంచేసి మీరుకాదన్నట్లు నడుస్తూ చూడవచ్చినవారిని ఒకకంట కనిపెడుతూండండి. బాగుందన్నవారికి కాఫీకొట్టించండి లేదన్నవారితో మాటాడవద్దు. వారు మాత్సర్యుడో, పక్షపాతో, అనితిట్టండి అవతలకెళ్ళి. జోబీలచివి చూచుకోండి. ఏముంది? ఇంటివాకిట ఎవరు? అప్పులవాళ్ళా? పోనీండి! పూర్వేనా?

నాటక కళంటే.!


# ఉగాదికి

ఏరి కోరిన
సిల్కుచీరెలు
గౌనులు
ఫ్రాకులు
అన్ని ఉడుపులు
రంగు రంగుల్లో
రకరకాల్లోను

★

మేజోళ్లు
స్వెట్టర్లు
శాలువలు
వగైరాలు
సున్నితమైన
ఉన్నితో
తయారైనవి

★

అద్దాలు
ఫోటోఫ్రేములు
గ్లాస్‌లోటాలు
ధర్మాఫ్లాస్కులు
పాకెట్ స్టవ్‌లు
వేడిఅన్నం చల్లారకుండా
వుండే ఫ్లాస్కులు

ఉన్న దేమిటి? లేని దేమిటి? అన్నీ తెచ్చారు.

మీకు సరిపోయేట్టు ప్రత్యేకయేర్పాట్లు చేశారు

★ ఎలిగెంటు స్టోర్సు ★

రిటైల్ డిస్ట్రిబ్యూటర్స్: బకింగ్‌హామ్ అండ్ కర్ణాటిక్ మిల్స్ లిమిటెడ్

ట్రంకురోడ్డు :: నెల్లూరు

## పంచాంగం

లోకమునకు సౌఖ్యహీనత, భీతి, పరస్పరవైకల్యము
ఆహార పదార్థములకు హాహాకారములు, జలాభావ
ముచే పీడన, అనారోగ్యబాధ, పునః యుద్ధప్రకరణ
ప్రారంభం వర్ణాశ్రమధర్మచ్యుతి ఇతి వ్యయనామ
సంవత్సర ఫలితః.

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రులు.

### జగల్లగ్న విచారము

జగల్లగ్నము కుంభం. తదధిపతి శుక్రుడు. నక్షత్రేంద్రము రవియుతము. అస్తంగతత్వము సమక్షేత్రము సుఖకారకుడు. సుఖాధిపతి శని రాహుయుతము. కుజుడు రాజ్యస్థానదశకు కేంద్రము. నీచక్షేత్రము ఇత్యాది దోషముంచేత లోకమునకు సౌఖ్యహీనతయు వ్యయప్రయాసలు పరస్పర వైకల్యములు, భీతియు, ఆకస్మికముగ ఉత్పాతములు ప్రధానమైన తినుపదార్థములకు హా హా కారములు, కొన్నిప్రదేశములయందు జలాభావముచే పీడింపబడుటయు, అనారోగ్యబాధలు, అల్లకల్లోలములు, యుద్ధము పునః ప్రకోపముకల్గుటయు, వర్ణాశ్రమధర్మములకు సంకరములు అధికముగ నుండుటయు మొత్తమున జగల్లగ్న పరిశీలన చేయగా లోకమునకు శుభ మిశ్రమములతో స్వస్థత లేక, మహావాయువేగములోనుండు జ్యోతి యెరీతిగ డోలాయమాన పరిస్థితియందుండునో ఆరీతిగ లోకముండును. అర్థకారకుడు గురువు జగల్లగ్నములో శత్రుక్షేత్రము. లోకమునకు అధిక వ్యయమగును. రాజ్యాధిపతి చంద్రుడు. విజయస్థానములో మిత్రక్షేత్రము. దేశపాలకులు ధారణీయులకు అనుగుణముగ వర్తింపుచుందురు. లాభాధిపతి రవి ఉచ్ఛక్షేత్రము దేశపాలకునికి విజయములు ప్రాప్తింపుచుండును.

### వర్షలగ్న విచారము

వర్షలగ్నము మిథునము. తదధిపతి బుధుడు. దశమ కేంద్రము, నీచక్షేత్రము, రవియుతము. చంద్రునితో సమాగమము, వర్షలగ్నము ప్రబలపాపులైన కుజశని రాహుయుతము. ఇత్యాది శుభాశుభ మిశ్రకారణమువలన వ్యయ వత్సరములో 24-8-46 మొదలు 9-6-46 వరకు ప్రజలకు తీవ్రమైన బాధలు కల్గుటయు, తురుష్కులకు హిందువులకు కలహములు కల్గుటయు, భారతదేశమునకు తీవ్రమైన అలజడి కల్గుటయు, ప్రజలకు అరిష్టము నశింపులు కల్గును, ప్రధానమైన వాశిష్ఠములకు లోపముకల్గుటయు, ఇత్యాదులు గోచరించును. ప్రపంచయుద్ధము గోచరించును. 5-6-44 మొదలు 6-11-44 వరకు కాలసర్పదోషము. దేశపాలకునికి, లోకమునకు, ప్రజలకు ఒత్తిడియు. దుర్భిక్షము, భీతి, గురువులకు శనిత్రయ సంచారదోషముచే స్వదేశవిదేశములలో ప్రబలారిష్టములు కల్గును. చైత్రమాసం కృషికి అనుకూలం ప్రథమవృష్టి. వైశాఖమాసం ఖండఖండాల్పవృష్టి. జ్యేష్ఠమాసం కొన్ని ప్రదేశములయందు కృషికనుకూలంవృష్టి కొన్నిప్రదేశములయందు అల్పవృష్టి ఆషాఢమాసం, శ్రావణమాసం సస్యానుకూలం ఖండఖండ వృష్టి. ఆశ్వీజమాసం శుక్లపక్షమందు సువృష్టి కార్తీకమాసం సువృష్టి సర్వదేశములందు నదీనదములు జలపూర్ణమైయుండును. మార్గశిరమాసం శీతాధిక్య యల్పవృష్టి.

### అర్ఘవిచారము

చైత్రమాసం ధాన్యముపెల తేలికగాయుండును. బెల్లము, నెయ్యి, పశువులు, నువ్వులు, నూనె, పేరుసెనగనూనె వెల అధికముగాయుండును. మిగత వస్తువులు సమము. వైశాఖమాసం ఎద్దులు మొదలగు చతుష్పాదజంతువులు, పిలిమందు, వస్త్రధాన్యములు గిరాకిగాయుండును. జ్యేష్ఠమాసం బెల్లం బియ్యమునకు, నూలు, పత్తికి, గుర్రములకు, రాగి బంగారము గిరాకియగును. మిగతవస్తువులకు సమము. ఆషాఢమాసమున బంగారు, వెండి, ఇత్తడి మొదలగు ధాతు వస్తువులకు దర అధికమగును. ధాన్యములకు సమానము. రసవస్తువులకు మందముగావుండును. వర్షములు సమృద్ధిగాకురిసి ప్రజలు సుఖముగానుందురు. శ్రావణమాసం శ్రీగంధము పట్టునూలు, వస్త్రములు తెల్లవస్తువులు ధాన్యములు తేలికగానుండును. మిగతవస్తువులు సమము. రసవస్తువులకు మాసాంతమున గిరాకియగును. నెయ్యి సమముగానేయుండును. భాద్రపదమాసం చక్కెర బెల్లం, పేరుసెనగనూనె మొదలగు రసవస్తువులు, తెల్లవస్తువులు గిరాకిగాయుండును. ధాన్యాదులకు దర మందముగను సమముగనుండును. పైర్లు తెగుళ్ళకిరి బాగుగావుండును. ప్రజలు ఈతిబాధలవలన బాధపడుదురు. ఆశ్వీజమాసం బంగారు, వెండి యులు, నువ్వులు మొదలగు కొన్నివస్తువులు గిరాకియగును. ధాన్యాదులు సమానము, ప్రజలలో కలహములు. కార్తీకమాసం పూర్వర మాళవ దేశములకు భయముకల్గును. ధాన్యము, పట్టు, శిల్కు నూలు గిరాకియగును. బంగారుదర హెచ్చును. రసవస్తువులకు మరికొన్ని యితరవస్తువులకు దర నిలకడలేక హెచ్చుతగ్గులు వుండును.

### వ్యయనామసంవత్సరఫలితాంశం

ఈసంవత్సరమున రాజు బుధుడగుటవలన మంత్రి శనిఅగుటవలన, రాజ్యాధిపత్య బుధుడు శుభఫల

[కొరవ 10 వ పేజీలో]




## అహో స్వార్థచింతన!!

కాల మహోగ్రపన్నగ వికారభయంకర మృత్యువక్త్ర దంష్ట్రలకు నీవుచిక్కినయెడన్ యిటు కర్షకమక్షికాళి ని ర్మూలనమేలకోరెదవు మూర్ఖత? సూత్నయుగోదయాన నీ పాలన లీలమాని, సుఖభావమునింపు జమీనుదారుడా!

## కాంగ్రెసు శాసనసభ్యులకు పటేల్ హుకుం!

"అన్నమో రామచంద్రా" అని ఒక్కడుగూడ అలమటించటానికి వీలులేనిరీతి పరిపాలన సాగించాల. మనం తప్పుచేశామని పరులు అనటానికి వీలులేకుండా త్యాగము, సేవలనే ధృవతారగానిడుకొని మెలగాల.

లంచగొండితనమును నిర్మూలించుట మన ప్రథమకర్తవ్యం. ఈ నీచతకు పాల్పడేవారెవరైనా కాంగ్రెసులో వుండేదానికన్న ఆత్మహత్య చేసుకోవటం మంచిది.

## ఉగాది పదమ్ ★

—ఆచార్య రాయప్రోలు సుబ్బారావు

పాడవే నీపాట పాడవే చెల్లెలా!
వేడితో ఉడికేటి విశ్వంబుచల్లపడ  పాడవేనీపాట....

పీడరా నీబాట పీడరాతమ్ముడా!
హింసతో సకలంబు ధ్వంసమగుపోరాట  పీడరానీబాట....

కొమ్మలను చెడగొట్టి కోకిలల పడనెట్టి
మావితోటలుకూల్చి మసిచేయుటకుముందె  పాడవేనీపాట...

అర్థతంత్రాలతో అడుగంటె సంపత్తు
రాజ్యాంగమంత్రాల రక్తపాత మెహెచ్చె  పీడరానీబాట...

కూడుగుడ్డలులేక ఘోషింపగా ప్రజల్
నాగరకయంత్రంబు నడిచేను వంకరగ  పాడవేనీపాట....

కానలో కడలిలో గాలిలో ఎగిరేవు
మనసు లేసునకుళ్ల మాట మోసములల్ల  పీడరానీబాట...

స్నేహభాండము పగిలి నీతి దీపములారి
మానవులు పశువులై మాటు మసలకమున్నె  పాడవేనీపాట...

అణువు ముక్కలుచేసి అతిభయంకరమైన
ఆపత్తుతెచ్చావు అనపరాధులకెల్ల  పీడరా నీబాట...

నీజీవరక్తంబు నిర్మలక్షీరముగ
ఇచ్చి పెంచినసంతు పుచ్చిపోలిపోకుండ  పాడవేనీపాట.....

## నిర్వేదము

చిమ్మచీకట్ల జనసిగర్భమ్మునందు
మొట్టమొదటియుద్భవమ్ము మొదలుగాగ
చరమదశలోని మరణంపు శయ్యమీది
తుట్టతుదియూర్పువఱకును దుఃఖజలధి
మున్గితేలి దుర్మణమ్ము బొందునట్టి
ఖేదజాతకమబ్బిన పేదవాని
గుండెలః బ్రకాంతరక్తమేకోశమందు
గానబడు: మోవి జిఱునవ్వు వాసికేది:
తనది వెలివచ్చునావేదిగానమందు
సంతతానంద దుఃఖాగ్ని సంతప్తమూరు
ప్రాణికోటులమూర్గై విస్మయముగాని
లేతకోయిల "కుహూకుహూ" మ్రోతగనపు
వేదివిద్బూర్పు లెవ్వేళ విడువలేక
హృదయమదియెల్ల గాయమై యెరియుచుండె
దరణి తడిగుడ్డ గొంతుకోతంబిదమ్మ
నెద భరింపలేనిక వెక్కసిమ్మునిది!!

—చంద్రశేఖరపన్న్యస్త్రీ 'జహంగీర్' నుండి.

## మా గోడు

ఎంతోదూరము పోవనేమిటికి నే
డింటింటికింగ్రాకి అ
శాంతవ్యాప్తముగాచెలంగెడు స్వరా
జ్యస్వర్ణసూత్రంబు, చౌ
దంతిస్తంభనమాచరించెగద యే
తద్దివ్యసూత్రంబు మో
కంబై నిక్కిన కట్టివేయగలదా?
అన్నప్రక్షతావ్యాప్రముల్.
ధిక్కారించెడు రాచగుజ్జముల స్వా
ధీనంబుగావింపగా
యుక్కుంగత్యము ఆహ్వానంతలని వి
ద్యుచ్ఛారదామూర్తి న
ర్థిక్కుల్ నిండి నటించుచున్నదనుచున్
దేశంబులగ్గించు మా
చిక్కుల్ దీర్చుట విస్మరింపదగునా?
స్వేచ్ఛాజయాంతంబునన్.

(రెంతవగల్బలమునుండి)  —తి. జాషువ.

## ఉగాది

## అభివందనాలండి

★

తారుమారురోజుల్లోగూడ పూర్వపు స్నేహము, అభిమానము వదలక మమ్ము ఆదరించిన మా వారిలందరికి నూతన సంవత్సర జోహారులు.

●

ఇప్పుడు జరుగు శుభ ముహూర్తములకుగాను పట్టుచీరలేమి, ప్రింటు చీరలేమి, సరిగరుకా లేమి తెప్పించివున్నాము.

ఒకపర్యాయమువచ్చి చూడప్రార్థన.

శ్రీ రామకృష్ణ మిల్సు స్వ దే శీ స్టో ర్సు

వి క్రే య లు.

రాయవరపు శంకరయ్య & సన్సు

రిటైల్ డిస్ట్రిబ్యూటర్స్, బకింగ్‌హాం కర్నాటిక్ మిల్సు లిమిటెడ్.,

ట్రంకురోడ్డు :: నెల్లూరు



శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములకు

వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము

(చింతలూరువారి)

బ్రాంచి: ట్రంకురోడ్డు, నెల్లూరు.



తెల్లకుష్ఠు ★ కుష్ఠు ★ బొల్లి వ్యాధి

అన్నిరకముల కుష్ఠునకు, అన్ని దశలలోను, సెగ, సవాయి మొదలగు సకల మేహములకు, సకల చర్మవ్యాధులకు వాడబడుచున్నవి మా ఔషధరాజములే.

గ్యారంటీ చికిత్స!

మా ఆశ్రమమునకు వచ్చువారికి సకల సదుపాయములు చేయబడును. గుణము నిరూపించువరకు చికిత్స

ఉచితము!

10 భాషలలో క్యాటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము, కార్డువ్రాయుడు నేడే— కాదు, ఇప్పుడే! నకిలీమందులు, నకిలీ కంపెనీలు చూచి మోసపోకుడు. అనాదినుండి అద్వితీయముగ అమలులోనున్న అసలు కంపెనీ మాది మాత్రమే! హెచ్చరిక!!

బ్రాంచి:

సికిందరాబాద్ — 3500 కింగ్సువే

బెజవాడ - గాంధినగరము

రెడ్డి & కో

(రిజిస్టర్డ్)

H. O. గోపాలపురం

తణుకు - తూ. గోదావరి.

ఆఫీసులు

వాల్తేరు — R. S. పోస్టు

కటకం — బక్సీబజారు


శ్రీ బెజవాడ గోపాలురెడ్డి



వయోజనవిప్లవం....

శ్రీ ప్రకాశం పంతులు



జమీన్ రైతుల ఆశాజ్యోతి.

మహిళా లోకం

# ★ స్వతంత్ర ఉగాది వచ్చింది

— పొణకా కనకమ్మ

— ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ

ఉగాదివచ్చింది. స్వాతంత్ర్యఉగాది. దివ్యతాహ్నా పీఠముల పరిమళములు నింపిన పూర్ణకుంభములతో, మకరతోరణములతో, కర్పూర నీరాజనములతో, మంగళసూత్రంతో, గౌరీశంకరమున్నంత పూర్ణహృదయముతో నేడు పవిత్ర భారతజననిని, తమ మాతృదేవతను ఆవాహనముచేసి పర్వారింద్వారంతకోటి ప్రేమ మధువులు రాజితే హృదయ కుసుమాలు అర్పించి ఆరాధిస్తున్నవి. ఏనుబదికోట్ల నయనజ్యోతులు ఆనందంవిప్పుకొని నిండునివాళులిస్తున్నవి. సత్యాగ్రహమహర్షి పూజ్య బాపూజీసన్నిధిని, రాష్ట్రపతి ఆజాద్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ ప్రముఖ కాంగ్రెసు నాయకులతో, ఆంగ్లమంత్రిత్రయం సంప్రదాయబేరం సాగిస్తున్నారు. ఈ 1946 ఏప్రిల్ 3 తేది అమాయకపుతంత్రి మన బాపూజీతోపాటు మనముా ప్రతినుచి తిత్తని. మన ఆత్మశక్తిని విశ్వవిస్తాము. త్యాగశీలలైన భారతమహిళల మంగళగీతాలు నినాదమైన ఈపుద్యావని అంతర్యశ్రీని ప్రకాశింతంగా ప్రబోధిస్తున్నాయి. భారతస్త్రీ విశ్వప్రేమ నేడు మధుర హృదయంతో ఆశీర్వదిస్తున్నది.

వేదయుగాల్లోను, పురాణయుగాల్లోను మనస్త్రీలను మనవాళ్లు కైలాస శిఖరాలమీద, స్వర్గసీమల్లోను ప్రతిష్ఠించి మహోన్నత పదవుల్లో ఆరాధించారు. త్రిమూర్తులకీదేవులనుసృష్టించారు. దేవతలకిదేవేరులను కల్పించారు. ఋషిపత్నులను నిర్మించారు. బ్రహ్మవాదినులను, యోగినులను వెలకొల్పారు. మహారాణులను వీరసాధ్వులను వెలయించారు. శక్తి స్వరూపం ఈశ్వరి. చదువుకు రూపు సరస్వతి. ఐశ్వర్యానికి మూర్తి లక్ష్మి అన్నారు. బ్రహ్మకు వాణీ శ్రీ. విష్ణుహృదయం శ్రీ. శుభకు ఈశ్వరుడే అర్ధభాగం ఈశ్వరి అని సమాన భాగస్వామ్యం చూపెట్టిరారు. ఇది పిల్ల్యదేశంలారు. మాతృదేశం. అక్కడనుండి సీత, చంద్రమతి, సావిత్రి, దమయంతి, రుక్మిణి, సత్య, ద్రౌపది, శబరి ఇంకా ఇంకా—ఓః అన్నులేదు. "యత్రనార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః" అని కీర్తింపబడుతూ స్త్రీలను గగనపుష్పకాల్లో ఎక్కించి విశ్వవిహారం చేయించారు. దేవాలయాల్లో నెలకొల్పి దేవీమూర్తులుగా కొలుచుకున్నారు. వేదయుగం పురాణయుగంకూడా వెలిగిపోయాయి ఆ యశోదీపికలతో.

అధోయుగ రానురాను చారిత్రకాలంలో మారమైపోయి మధ్యతెరల్లోమధ్యసనది ఏదో ఓటుంచిమారు కహే మనిగాలో పదిరినప్పనుమాత్రం నిత్రమముల వరె కబస్కనుంబామవచ్చాయి. వివరిరీ పెట్టటిరిటి మంబు క్రమ్ముకుపోయి, గడ్డకట్టుకుపోయి, అరణ్యాల్లో బంధించి తాళాలు బిగించింది. సరి: ప్రకాశవంతమైన ఈమహోధారిని ఏకాంతసింహంతో ప్రకాశ తెలుసుకవచ్చిన సిప్పేమదేశానికి బొంగపోయింది. పారతంత్ర్యపు చెరసాలల్లో క్రుంగిపోయింది. అంతలో హైందవోర్వితో స్త్రీలపాత్ర ఉన్నతస్థానములో అదృశ్యమైంది. కాలమహారంలో చిగిసమసిపోయి శిధిలమై, పురుషుడికి దాపరించిన పనిముట్టులా, కేవలం ఆంత్రపుబొమ్మలా తయారైంది స్త్రీ. స్త్రీ మాతృస్వరూపిణే అన్నమాట మరచిపోయాడు పురుషుడు. అదలు, ఈదుర్దశ దేశదౌర్భాగ్యానికి, జాతి వినాశనానికి మూలహేతువైంది.

ధర్మక్షేత్రమని, పుణ్యక్షేత్రమని పేరుపొందిన ఆర్యావర్తముకూడా పరువారిపోయి ఈ విపత్తులో మహాత్మాగాంధీజీ స్వతంత్ర ప్రచారానికి, జ్ఞానసూర్యోదయానికి ఉషోరేఖలు దిద్దారు. మహాత్ముడు ఒక అపూర్వ అవతారము. బుద్ధుడు, క్రైస్తు, మహమ్మద్, రాముడు, కృష్ణుడు అందరు ఆయనలో వున్నారు. ఆయన పూర్ణపురుషుడు, అవతారమెందిడమే, ఎవరు పడిన జగత్తును రక్షించడానికి, లోకోద్ధరణకు పూనుకుంటూ వారో అవతారమూర్తులు. అట్టివారిలో గాంధీజీ ఒకరు. ఆ అవతారమూర్తి ఆత్మప్రబోధ చేశారు. ధర్మశంఖం పూరించారు. ఆ అమృతవాణి దశదిశలా ప్రతిధ్వనించింది. భూమధ్యాంతరాలు నిండిపోయింది. నదీగర్భాలు, సముద్రాంతరాలు దెబ్బింది. అణుమాత్రమైనా అవియవు నెరబ పోయిలేదు. ఆ అమరవాణి, ఆ అంతర్జ్యోతి, ఆ ఆత్మశక్తి పంపిన దివ్యప్రకాశ కిరణాలు మూసిన చీకటిగుహలను చీల్చుకుంటూ బ్రహ్మాండంగా ప్రజ్వరిల్లింది. మూర్చామురిదిపైన హైందవోర్విని, నిద్రాణమైయున్న భారతజాతిని ఆసేతుహిమాలయ పర్యంతం ఒక్కమారు మేల్కొల్పింది. అద్భుతమైనచైతన్యం దేశమంతటా వ్యాపిస్తూంటే తాండవించింది. స్వాతంత్ర్య దీపికలు వెలిగించాము. స్వరాజ్యరథం సాగించాము. అధర్మఖండనం దుర్గమాలిన్న గదించి. ఒదుడుడుకులన్నిదాటి ప్రకాశంగా ఈపుద్యభూమి అంతటా విజయోత్సవాలతో ఉవేగించి. పవిత్ర భారత జనని, ప్రేమస్వరూపిణి అయిన ఆ దేవీమూర్తిని తన హృదయమధ్యంలో గంభీరంగా నెలకొల్పుకుని సాక్షాత్కరించింది. స్వాతంత్ర్య విప్లవశక్తి ముక్కోటిఋషులకు విజయచాంతుల్లోనిండి స్వేచ్ఛగా కాంగ్రెసుబావుటా ఎగురవేస్తున్నది. కాంగ్రెసు అఖండవిజయ పరంపరలు అపూర్వంగా దేశమంతటా విజయదుందుభులు మ్రోగుతున్నాయి. నేటివిజయం సామాన్య విజయంకాదు. ప్రపంచానికి సందేశం యుద్ధాగ్ని, లోకానికి అద్భుత విదనగల సత్యాగ్రహ విజయమిది. శాంతికి, అభ్యుదయానికి, స్వేచ్ఛకు, స్వతంత్రానికి, ప్రేమకు, సత్యానికి, అహింసకు, ధర్మానికి స్థానమిదే మహా విజయమిది. బాపూజీ భారతజాతికి ప్రతినిధిగా మంత్రివర్గంతో సంప్రదాయబేరానికి ఢిల్లీకోటలో వియనమయ్యారు, రాష్ట్రపతి మౌలానా జాతీయప్రభుత్వానికి నల్లేదన్నాహాలతో వివేస్తున్నారు. సర్దార్ పటేల్

[తరువాయి 9 వ పేజీలో]

# చిత్రగుప్తుని పంచాంగం

## పంచాంగ శ్రవణఫలం

కాంగ్రెసుపాలన ఢేసుగా జరగడం, కాంగ్రెస్సు నోట్యాయడం,
జిన్నాసాహెబు మొండిపట్టు విడడం, లీగ్కూటమి లోగుట్టు గగ్గడం,
క్రిప్సాదిత్రయ కౌన్సిల్ గెలవడం, 'క్విట్ ఇండియా' మానడం,
పంచాంగ శ్రవణంబునం గల్గెడుం బ్రాప్తంబు లిట్లుండెడున్.

### వత్సర నాయకులు

ఈ సంవత్సరం రాజు బుధుడు:— అంటే- కోమి టోళ్లరాజ్యమన్నమాట. నెల్లూరు మున్సిపాలిటీలో రాత్రి 8 గంటలకే లైట్లారిపేసినట్లు అన్ని వ్యవహారాల్లోను కోమటి పితకలాటమేవుంటుంది.

శనిగారు మంత్రి:— వర్షానికీ, పంటకేగాక బ్రిటిష్ మంత్రిత్రయ రాయబారంలో జిన్నాసాహెబు అడ్డంకులు, కాంగ్రెస్ మంత్రుల పరిపాలనలో క్రమేపీ ఆటంకులు కల్పించి కూర్చుంటారు. అంతట వదత్తే ధన్యాత్ముండౌ మంద్రాసు మంత్రాంగ నిర్మాణంలో గూడ చిక్కులే తెచ్చిపెట్టేటట్లు కనిపిస్తుంది. వికాల దృక్పథంతో జాస్త్రీ పట్టాభి ప్రధానమంత్రిగా, ప్రకాశం రివిన్యూమంత్రిగా, యేర్పడేయెడల రెండు ప్రధాన పోర్టుఫోలియోలూ ఆంధ్రులచేతనే చిక్కినట్టువుంటే ఆంధ్రరాష్ట్ర నిర్మాణసమస్య, జమీన్ రైతు పరిష్కార సమస్య, యివిరెండూ తీరే అవకాశం వుంది. అట్లాగాకుండా పట్టాభిని త్రోసిరాజంటే, ప్రధానమంత్రిత్వం ప్రకాశానికే లభ్యపడితే, రివిన్యూ మంత్రిత్వం అరవల చేతికిపోతుందేమో! అప్పుడు జమీన్ రైతుదా, రక్షకుదా, పంక్తికిలించవలసివస్తుంది. కావున కిమవి కర్తవ్యం అనేదేప్రశ్న! ఈ మంత్రిత్వంలో శని మంత్రిత్వంగూడా కావలసినన్ని చిక్కులు తెచ్చిపెట్టేటట్లు కనిపిస్తుంది. పరే! యిక వర్షాభావం, కమాడంబరం, ప్రజాపీడనం, యుద్ధభయంగూడా శని మంత్రిత్వాన మనకుటలించే బహుమానాలు.

సేనాధిపతి శని:—
సైన్యేన క్రమశిక్షణ కొంతరక్కువ!
వర్షేన పంటేన అరికొద్ది పాటి!
రక్షేణ దృష్టేన ఒక కొంతకొరవు!
జిన్నా విభేదేన శిథిలంచ మైత్రి!

సస్యాధిపతి కుజుడు:—
వరషము కొద్దో గొప్పో
కురియును. వరి, ఆవరివస్త్రకూటమి పంటల-
పరదేశ ధాన్యముకు అ
తురపడు దుష్కాలమెదపు పుద్యదూమిగోలా.

ధాన్యాధిపతి సూర్యుడు:—
పంటలు అర్ధ ట్లాకలి
మంటలు మిన్నెగయు, వర్షమా శూన్యము, త
ర్లంటపి, లాభములే ది
ట్లాంటి పెద్దకాలమెపుడు రాలేదుసభా.

అర్ఘాధిపతి శుక్రుడు:—
వరషము కురిపించుటకును,
వరి మొదలగు తెల్లపైర్ల వర్ధిలజేయన్,
ధరలను కల్పించుటకును,
వరగుటే శుక్రుండు రైతువర్గమునుగదా!

మేఘాధిపతి శని:—
ఖండముగ కురియు వర్ష ము
ఖండముగా బెరుగు లోకహేమ విధానం
బెండలు మిరిమిరికాయు న
ఖండు శనిగదా! మేఘధర్మము నడుపన్.

పశునాయకుడు బలభద్రుడు:—
వచ్చినదిపోను మిగతా
పుచ్చురకమునైన కొంత పురికొల్పి దయా
దిచ్చుము బెల్లైదు హరిభద్ర
రిచ్చి శుభము మనుచుగాత యీపశుతతిలిన్.

### తన్నాశః

| | | | |
|---|---|---|---|
| వర్షం | 8 పాట్ల | తన్నాశః | 6 పాట్ల |
| హేమబాధ | 14 .. | .. | 10 .. |
| రాచకీయకల్లోలం | 12 .. | .. | 8 .. |
| కాంగ్రెస్సుబాధ | 16 .. | .. | 8 .. |
| ప్రజాశక్తిగోల | 12 .. | .. | 10 .. |
| కాంగ్రెస్సు ఔన్నత్యం | 11 .. | .. | 8 .. |
| అందాలరాధ | 9 .. | .. | $7\frac{1}{2}$ .. |

* * *

### సక్రాంతి పురుష లక్షణం

దిఖనైన గడ్డం, కురుసైన విగ్రహం,
వరుసైన మాట, కురుచైన యోచన,
పలావుబోజీ, భగ్నస్య రాజీ,
సంక్రాంతిపురుషో, సకలస్యవిష్ణు!

* * *

### సూర్యగ్రహణం

ప్రకాశం పంతులుబుద్ధి సూర్యునికి, సింహపురి
[తరువ 8 పేజీలో]

## రైతాంగ రక్షాదక్షులు కావాలి!



రైతులకు అధికాహారోత్పత్తి విషయంలో ఉత్సాహం కలగజేయడానికి మొదటవారికి హెచ్చుధరలు గిట్టుబాటు అయేలాగ చెయ్యాలి. రెండవది వారికి జీవనావసరమైన సరకులను ఇతోధికంగా లభింపజెయ్యాలి. నగరప్రజల అవసరాలకన్న గ్రామస్థుల అవసరాలను ముందుగాతీర్చడానికే ముఖ్యంగా శ్రద్ధవహించాలి.

ప్రభుత్వవారిదృష్టిని గ్రామప్రజల అవసరాలపై మరలించి, రైతాంగ రక్షదక్షులుకావాలి. —ఆచార్యరంగా.

సుభాసుబాబు బ్రతికివున్నాడు.

బోసుబాబు సజీవుడే. ఇటీవలనే "చైనా మార్గమునుండి బోసుబాబు రేడియోప్రసంగంచేసినట్లు" మలయా జాతీయపత్రిక "సేవిక" లండన్‌విలేఖరి పంపినవార్తను 27 తేది ప్రచురించింది అని ఆజాద్‌హింద్ ప్రభుత్వ ప్రచార శాఖడైరెక్టర్ గణపతి అన్నారు.

★ వ్యయసంవత్సర శుభోదంతము !! ★

మా అభిమానులకు



పోషక మహాశయులకు

ఇవే ఉగాది అభివందనాలు.

మావద్ద - బెనారిస్, బెంగళూరు, కొళ్లెగాలు, కోయింబత్తూరు, మధుర, శేలం, నేత, ప్రింటు, సిల్కుచీరలు

కొత్తరకాలు వచ్చివున్నవి

ఒకపరి విచ్చేయ ప్రార్థన

ట్రంకురోడ్డు భారతీ మార్టు నెల్లూరు

# సుస్థిర ప్రపంచశాంతికి 'పార్థివ'లో నాటిన బీజము వ్యయలో వృక్షమై స్వరాజ్యశక్తులకు నీడనొసంగుగాక

జమీన్ రైతు

3—4—46 :: బుధవారం

## పార్థివకు వీడ్కోలు : వ్యయకు స్వాగతం

ఇండియామంత్రి అమెరీ పిలుపుతో (వేవెల్‌కు) ప్రారంభమై, అమెరీ మంత్రాంగాంతమును గాంచి, లారెన్సు రాకతో అంతమందిన పార్థివా!

సామ్రాజ్యవాదుల నిషా దింపు 'వ్యయ'కు అవ్యయమైన పార్థివా నీకిదే వీడ్కోలు.

### రక్తవర్షం వెలిసిందిగానీ!

రాజులు రణేచ్ఛారతి స్మరియించిన రక్తవర్షము అటంబాంబు ఆవిర్భావముతో వెలిసిందేగాని. యీ ద్వితీయ ప్రపంచ సంగ్రామము సైతము, సుస్థిర సంగ్రామాంతమును నెలకొల్పలేకపోయినది.

పెద్దన్నల తుపాకుల ఫేఫేలు, మరఫిరంగుల మార్మోతలు పతితదేశములందు దక్క, యితరత్ర తాత్కాలికముగ వినిపింపకున్నను, 'వాగ్యుద్ధం' ఇంకను మిత్రరాజ్య సమితిలో మిత్రుల మధ్య చెంరేగుచునే యున్నది. కావుననే బెర్నార్డ్‌షా చక్కగా అన్నాడు "మిత్రులమధ్య మైత్రి శూన్యమ"ని. వాగ్యుద్ధ పథచ్ఛాయలనే అటంబాంబు సేకరణ, పాలనేత్ర ప్రయోగ పరీక్షలుగూడ జరుగుతున్నాయి గోప్యముగ.

మిత్రుల మధ్య పరస్పర అవిశ్వాసము, అనుమానాలుప్రబలి, 'స్వీయసంరక్షణ' అను పదముమాటున ప్రళయాగ్నిరేఖ లుదయించుతున్నాయి. ఆత్మసంరక్షణ కవసరమను మిషతో, అందినవారందినట్లు చిన్నరాజ్యాల దిగమ్రింగుట కొడిగట్టారు.

ఫిన్లాండుమొదలు బల్గేరియావరకు రష్యా విస్తరణకాంక్ష తెల్లదొరల కదిలించింది. ప్రతియెత్తుగా పశ్చిమ యూరప్ రాజ్యాల సమాఖ్య, మధ్యప్రాచ్యంలోని అరబ్ దేశాల సమాఖ్యలను నెలకొల్ప ప్రయత్నిస్తున్నారు. ఈవిధంగా, మిత్రరాజ్యాలు తమతమప్రాబల్య విస్తరణలో ఒకరితోనొకరు పడుతూన్నపోటీ ఇరాన్‌లో 'మాటలఘర్షణ'గా మారింది. ఏ మాత్రం శృతిమించినా, విలయనృత్యం పునరావృతంగావచ్చు.

యీ పెద్దలమధ్య చిన్న దేశాలు దారి, తెన్ను గానక, నలుగుతున్నాయి,

### దళితప్రజాసంఘటన.

ఈచిన్నదేశాలకు ఆశారేఖచూపు భారతావనిమాట యిప్పుడిప్పుడే తలదూరుతున్నది. "స్వప్రయోజకులైన సామ్రాజ్యవాదుల పజ్జ చేరక, స్వాతంత్ర్య కాముకులైన దళితప్రజ లందరు మిళితమై, ప్రపంచవ్యాప్త పతిత ప్రజోద్యమ సంఘటనద్వారా స్వాతంత్ర్య సంపాదనముకు, స్వేచ్ఛాసంరక్షణముకు ఐక్యకృషి నారంభించవలె"నను అంతర్జాతీయవేత్త నెహ్రూపల్కులు ఇరాన్, ఇరాక్‌లు మొదలు ఇండోచైనా, ఇండోనేషియావరకు వినిపించుతున్నాయి.

పార్థివలో పొడసూపిన యీదళిత ప్రజా అంతర్జాతీయత 'వ్యయ'లో వ్యక్తమౌగాక! సుస్థిర ప్రపంచ శాంతికి వెదజల్లబడిన ఆ 'పార్థివ బీజములు' వ్యయలో వృక్షములై, స్వాతంత్ర్య శక్తులకు చల్లని నీడ నొసంగుగాక!

### సామ్రాజ్యబింకం.

పుట్టుకతో పుట్టినబుద్ధి పుడకలతోగాని పోదన్నట్లు, సామ్రాజ్యవాదముకు చావు సమీపించినా, బింకముపోదు. స్వసామ్రాజ్యరక్షణకై ఆడెడు కపటనాటకములు, పన్నెడు కపటోపాయములు, వేసెడు కపట వేషములకు అంతుండదు.

జాతీయనాయకుల విడుదలతో, శుభోదయమైన పార్థివ, సామ్రాజ్యవాదుల నిక్కుటెక్కుల నెక్కుబెట్టి నుక్కడంచుటయందుపరిపూర్ణవిజయమునందలేకపోయింది.

పార్థివ ప్రథమ, ద్వితీయ పాదములందు, సామ్రాజ్యవాదులబింకముచెల్లి,వారుసిమ్లానాటకమున నెగ్గినను, ఆఖరుపాదములందు ప్రజాశక్తుల పురోగమనము విజృంభించి, రూపాంతరమందింది. ఇంగ్లండులో టోరీ (చర్చిల్) సామ్రాజ్యవాద సింహాసనమును లేబర్ (అట్లీ) అధిష్టించుట, ఇటు భారతజాతీయ విజృంభణ, అటు అంతర్జాతీయ అవశ్యకత, అన్నీకలిసి లారెన్సును యిండియాకు నెట్టుకవచ్చాయి. ఘీతిమెరుంగనిభారతప్రజాశక్తికి 'యీలారెన్సు వ్యూహము'లో విజయం చేకూర్పవమ్మా 'వ్యయా'! భారతవిజయం ప్రపంచ శాంతా విజయమేయని చాటవమ్మా!

### దుర్భిక్షం పోగొట్టు.

ప్రజావిజయములకు బీజమునాటిన పార్థివ, కేంద్ర, రాష్ట్రీయ ఎన్నికలందు కాంగ్రెసున కఖండవిజయము చేకూర్చి, వ్యయలో ఫలించబోతున్నది. పార్థివ నాటిన స్వేచ్ఛావృక్షఫలితము ననుభవించుటకైనా, కాంగ్రెస్‌విజయఫలితమును సైతం సక్రమముగ ననుభవించు వ్యయా ప్రజాదుర్భిక్షమును పోద్రోలు మార్గము చూపవమ్మా!

అతివృష్టి, అనావృష్టి, కరువు, కాటకాలు, చెలరేగిన ఇత్తరి ప్రజాసంరక్షణకై ఆధికారం స్వీకరించనున్న కాంగ్రెసు మంత్రివర్గములకు మార్గదర్శకురాలవై, మన్ననల నందవమ్మా 'వ్యయామతల్లీ'

ఇరువదిదైదు సంవత్సరములుగ,స్వరాష్ట్రసముపార్జనముకు తపంబొనరించుచున్న ఆంధ్రప్రజల రాష్ట్రనిర్మాణమునకు పునాదివై, పూజ్యురాలవుగమ్మ.

### ఆజాద్ హింద్ క్రమశిక్షణ.

పరతంత్రము, స్వేచ్ఛల మధ్యనున్న యీ యుగసంధిలో, క్రమశిక్షణ ప్రాధాన్యత యెంతేనిగలదు. ఐక్యత అత్యంతావసరం, పరస్పరవిశ్వాసము, సహనభావము, ఉన్నతాశయ సాధనకై ఒకుల నొప్పించకుండగనే ఆత్మార్పణముద్వారా విజయమునందు అహింసాపటిమ ప్రకటనమునకెంతేనియావశ్యకతగలదు. ఆజాద్‌హింద్ ఫౌజ్ విజయమూర్తిత్రయం, నీయందనుంది, మతసౌభ్రాతృముపోద్రోలి, ఐక్యతను సాధించి ప్రజాజీవనమందు క్రమశిక్షణమును నెలకొల్పి, నలుబది కోట్ల భారతీయులనేగాక, దళితప్రపంచమునంతటిని ఆజాద్‌హింద్ ఆశయోత్తేజితుల జేసి, ప్రపంచశాంతికి కారకురాలవై, స్వేచ్ఛాప్రపంచ నిర్మాతవను శాశ్వతకీర్తికి పాత్రవుగమ్మ, వ్యయా!

పార్థివలో జరిగిన సిమ్లా సమావేశ సారధియగుటద్వార పార్థివపార్థసారధియైన బాపూజీ సుస్థిర ప్రపంచశాంతికినాటిన అహింసాబీజము వృక్షమై, స్వరాజ్యశక్తులకు చల్లదనంబొసంగునట్లు చేయవమ్మా, వ్యయా.


## కామినియా నూనె (రిజిష్టర్డు)

శిరోజములకు మెదడుకు అద్భుతమైన శాస్త్రోక్తమగు తలనూనె.



☘

వెంట్రుకలు రాలిపోవుటను నివారించును. తలను, మెదడును చల్లపరచి, వెంట్రుకల మొదళ్లను గట్టిపరచును. శిరోజములకు అందమును కాంతిని కలిగించి సుగంధ పరిమళము వలన మనమునకు సౌఖ్యమొసంగి తృప్తిపరచును.

## ఓటో దిల్ బహార్ (రిజిష్టర్డు)



ఆకర్షణీయమును ప్రజానురంజకమునగు ఈ వాసనద్రవ్యమును వాడుకొని మీరును మీ సహవాసులును ఆనందమునొందుడు.

సువాసన నొసగుటయందు అసమాన ప్రఖ్యాతిని చిరకాలమునుండి గడించియున్న యీవాసన ద్రవ్యమును కొన్నిబొట్లు మీ చేరుమాలుపై చల్లుకొనినచో చుట్టు ప్రక్కలనెల్ల ఘుమ ఘుమ మనోహర వాసనను వెదజల్లును.

శుభ్రమైన, అత్యుత్తమమైన సబ్బులు.

Agents:— Anglo-Indian Drug & Chemical Co. BOMBAY 2.


## శుభోదయము

సరసకవి

-మోచర్ల రామకృష్ణయ్య

నెల్లూరు,

వ్యయ - చైత్రశుద్ధ పాడ్యమి.

రత్నగర్భ - వినీత వీరప్రసూత.
గ్రాసవాసో దరిద్ర దుఃఖమునఁ గుమిలి.
యవధి యెఱుఁగని నిర్బంధ మనుభవింప
లేక, యుంకించి సంకెలల్ ద్రెంచె నదిగొ!

పెలుచఁగా గావలిగాడు తెంపరుడు కంపిల్లఁగా దుటారించి, తుంటలుగావించెను బంధనాలయ కవాటంబుల్ పటాపంచగా;
మెలమెల్లఁగా జనుదెంచె తల్లి శుభ గంభీరోజ్జ్వలస్మూర్తియై,
యెలమిఁగా హారతులీయఁగావలయు రారే భారతీయ ప్రజల్!

సంబర మావహిల్లఁగఁ బ్రసన్నములయ్యె దిశల్- భయార్తిచైత్యంబు నశించె - భారత ధరాగమకాండ విశీర్ణదాస్య పత్రంబులు నేలరాలె - జనతాకుతుకమ్ము చిగిర్చెఁ బూరుషార్థంబు పరీమళించెను స్వరాజ్యవసంత రమోదయమ్మునన్.

పెంచెదా ద్వేష మదంబెసీతిఁ గృపఁబాపెదా దృష్టులఁదారేఁచె పరించెదా మంటల నేత్రముచేఁ గల్లిబుసంబెదా గూటికిం గుర్దుకేడ్పించెదా భోయసహాయనంబు, లిఁక నీవే రక్షవంతంబుగాఁ గించిత్సుమీ దరీయ దుర్దయములదా పీడింపఁగాఁజేయవే.

—వేపకొమ్మ ఆదిశేషయ్య.

శ్రీ బద్దెపూడి, వెంకటనారాయణరెడ్డి



మాకొద్దీ జమీందార్ల పొందు

# నెల్లూరుజిల్లా శాసనసభ్యులు

శ్రీ బత్తెన పెరుమాళ్లునాయుడు



సర్వే సర్వత్ర పూజయేత్....

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య



నమస్తే

కమతం షణ్ముగం



అంబేద్కర్ కమతానికి ఘాబరా!

## స్వతంత్ర ఉగాది

[4 వ పేజి తరువాయి]

రాష్ట్రాలు అన్నిచుట్టి, కాంగ్రెసు ప్రభుత్వానికి బోరు వాయిపట్టి అరుదేరనున్నారు. స్వతంత్ర భారతభూమి లోగాని విశ్రాంతిచూడని పండిట్ నెహ్రూ. భారత దేశమేకాదు, ప్రపంచం అంతా ఢిల్లీమీద కన్నులు నిల్పివున్నది. బ్రిటిషువార్కూడు ఇంతవరకు కుటిల నీతి చూపింది. కపటనాటకం ఆడింది. తప్పుదారి త్రొక్కింది. కాని ఇక అటువంటివానికి తావులేదు చిత్తశుద్ధితో సంచరించాలి. లేదా వెనుదిరిగిపోవాలి.

ఓ్రవ్వను మరుటాయమానంగా చేబదిల్లిన భారతమహిళలు నేడు పెరిగి తమపాత్రను అమోఘంగా నిర్వర్తించాలి. తమస్థానాన్ని అద్వితీయంగా నిల్పుకోవాలి. 20 కోట్ల భారతస్త్రీలు తమ హక్కు బాధ్యతలను గుర్తించి కర్తవ్యపరాయణులు కావాలి. అదే భారతస్త్రీలు నేడు చేయవలసిన ఉగాదిపండుగ. నిన్నటివరకు ప్రపంచ మహాసంగ్రామంలో ఈడులా చిన అన్నిదేశాల్లోకూడా పాశ్చాత్య స్త్రీలోకం అర్ధశతాబ్దిలో ఉదవేగంతో అద్భుతంగా పైకివచ్చింది. రష్యాస్త్రీలు తమ స్వాతంత్ర్యాన్ని, పువ్వులవంటి ప్రాణాలు పందెంపెట్టి కాపాడుకొన్న సువర్ణఘట్టాలు ప్రపంచేతిహాసంలో శాశ్వతంగా ప్రకాశిస్తాయి. చైనా స్త్రీలు తమదేశరక్షణకు ఆహర్నిశలు కార్చిన రక్తపు బొట్లు, వీరగాథలు రత్నముద్రించుకొన్నాయి. గెలిచిన ఇంగ్లండు అమెరికా దేశాలలోను, ఓడిపోయిన జర్మనీ జపాను మున్నగు దేశాలలో తమ తమ దేశాలు రాజ్యాలు ఉద్ధరించుకోవడానికి స్త్రీలుచేసిన సేవాత్యాగాలు సాటిలేనివి. యథార్థానికి భారత స్త్రీలొక్కరే తమ కర్తవ్యాన్ని పూర్తిగా గ్రహించడం లేదంటే క్షమించాలి. ఈ గురుతరభారం నేడుస్త్రీలపై అత్యంతంగా ఉన్నది. విద్యావతులు తమ దృష్టిని పాశ్చాత్య వాసనలొంది జాతీయ వాతావరణంలోకి విధిగా మరలించాలి. అజ్ఞానంలోనుండిన గ్రామసీమలపైకి తమ హృదయాలు సారించాలి. దేశాన్ని చుట్టుముట్టిన కరువుపిశాచి బారి పడకుండా ప్రజానీకాన్ని కాపాడవలసిన బాధ్యత స్త్రీలపై ఎంతైనా ఉన్నది. వృత్తి విద్యలు, గృహపరిశ్రమలు వృద్ధిచేయాలి. గ్రామపారిశుద్ధ్యం, ఆరోగ్యం పెంపొందించాలి. పాఠశాలలు, వైద్యశాలలు నెలకొల్పాలి. ప్రసూతి గృహాలు, అనాథాశ్రమాలు నిర్మించాలి, గ్రామపంచాయతీలు, సహకార సంఘాలు స్థాపించాలి. హరిజనోద్ధరణ, హిందూముస్లిం మైత్రి సాధించాలి. గ్రామసౌభాగ్యానికి కావలసిన పునర్నిర్మాణం అంతా చేయాలి. శాసనసభాసభ్యులైన స్త్రీలు నేటి న్యాయశాస్త్రాల్ని సవరించాలి. స్త్రీల సమస్యలను పరిష్కరించాలి. ఆర్థిక, సాంఘిక, రాజకీయ హక్కులను ఉద్ధరించాలి. రావుకమిటీబిల్లు చక్కగా సవరించి శాసనంచేయాలి. యుద్ధకాలంలో యోధులకే పని పంటుంది. శాంతికాలంలో అందరికిపని. దేశాభ్యుదయానికి, జాతీయోన్నతికి చక్కని పునర్నిర్మాణం అందరూ చేయాలి.

ప్రపంచ శాస్త్రమైన భారతీయ సంస్కృతికి పరవశులై పోయి, రష్యావంటి దేశాలు మన భగవద్గీతలను భారతాలను అనువదించుకుంటూంటే మన సత్యాన్ని మనం గ్రహించుకోలేక పోవడం పొరపాటు. ఉత్తమాదర్శాలు, ఉన్నతలక్ష్యాలు ఏదేశంలోఉన్నా స్వీకరించవచ్చునుగాని కేవలం అనుకరించడం అనవసరం. ముఖ్యముగా భారతఖండానికి, పాశ్చాత్య ఖండాలకి ఎంతో భేదంవుంది. భారతదేశంయొక్క విశిష్ట, సంపత్తు అంతా గ్రామసౌభాగ్యంపై ఆధారపడి ఉన్నది. చల్లని నదీమతల్లులు సుధాతోయాలు పారించి వెన్నవంటి పైరుపొలాల్ని బంగారుపంటలు పండిస్తాయి. చక్కని ఫలవృక్షాలు కంటికి కడుపుకు విందులుచేస్తూ స్వాగతమిస్తాయి. కులశైలాలు కంటికి రెప్పలా కాపాడుతుంటాయి. నవరత్నాలకు పుట్టినిల్లయిది. తపోక్షేత్రమూ, జ్ఞానభూమి. అందుకే ఈ తల్లినిచూస్తే అందరికి ఆశ. ఇంతేకాదు, భారత జాతియొక్క ఔన్నత్యం చిరంతనంగా స్త్రీలపైనిలిచి ఉన్నది. భూకంపాలు వైచము ఈ భారత సభ్యత యొక్క ఉన్నత శిఖరాలవి చెక్కుచెదర్పలేదు. నేటికి విశ్వం మనల్నిచూచి వినమ్రంగా శిరోభ్యర్దు స్తుంది, జగత్తులో భారత స్త్రీస్థానము అద్వితీయమైనది, అటువంటి ఉన్నతస్థానంలో మళ్ళీ మనం నిలవాలి విశిష్టంగా; స్త్రీలు తమశక్తిని తాము తెలుసుకుంటే ప్రజానీకంకూడా అమోఘంగా గౌరవిస్తుంది. ఇందుకు అసెంబ్లీ జనరలు సీట్లులో స్త్రీల అద్భుత విజయాలే నిదర్శనాలు. అఖిలభారత మహిళా సమాజనేత శ్రీ హంసా మెహతాతో మంత్రిత్రయం మాటాడబోతున్నది. శ్రీ కమలాదేవి నూతనప్రణాళిక సిద్ధంచేస్తున్నది. శ్రీమతి విజయలక్ష్మి, అరుణ, ప్రభావతి, కెప్టెన్ లక్ష్మివంటి వీర నారీమణులను చూచుకుని మనము గర్విస్తున్నాము. పుణ్యజనని శ్రీ కస్తూరిమాతను శాశ్వతంగా ఆరాధించుకుంటాము. భారతమాత ఆశీర్వదిస్తున్నది. జయగీతాలు పాడుకుందాము. కల్యాణోత్సవాలు చేసుకుందాం.

వందేమాతరమ్.

## చవుకచెట్లు యాలం

మా కుటుంబమునకు చెందియుండు నెల్లూరుజిల్లా గూడూరుతాలూకా తమ్మెనపట్నం గ్రామంలో మిద్దె రేవు అనే ప్రదేశములో షుమారు య 110.0 లు విస్తీర్ణములోని చవుకచెట్లు నరుకుకు నా ర్తరణా సొసైటీకి ఎగుమతిచేసే పద్ధతిమీద వరగలిలో బోర్డు స్కూలువద్ద 19-4-46 తేదిన శుక్రవారం పగలు 12 గంటలమీద వేలముద్వారా విక్రయించబడును. పాట పెట్టువారు రు 200 లు ధరావతు కట్టవలెను. పాట తెగినమొత్తములో నాలుగోవంతు వెంటనే చెల్లించవలెను. మిగత షరతులన్ని పాటకుముందు తెలుపబడును. తోపులు ముందుగ చూడదలచిన వారికి యేర్పాటుచేయబడును.

పేమారెడ్డి రామరాఘవరెడ్డి,
వరగలి.


వినాయక ★ నెల్లూరు

1-4-46 నుండి

హేమా రెడ్డి

మల్లమ్మ

జయమ్మ, హొన్నప్పభాగవతార్


గుబ్బి వీరన్న

డాక్టరు. కోరా దంతాసుపత్రి — నెల్లూరు.



15 సంవత్సరాలనుండి డా. కోరా నెల్లూరులో ఎందువల్ల వుండగలిగారు? ఇతరులనేకమంది వచ్చారు.-పోయారు.
ఎందువల్ల? మీరే ఆలోచించండి.
పండ్లు కట్టించుకొని సౌందర్యమును, మంచి నమలుటకు శక్తినికలిగి ఆరోగ్యమునుపొందుడు.
పండ్లకు సంబంధించి అన్నిచికిత్సలకు సలహాపొందుడు

హిమగిరి తైల



## పసిపిల్లలకు

అజీర్ణము మిదిరి లివరుజబ్బులు వచ్చును. ఆపైన పాండువు, కామెల, వాపు. మొదలగు దారుణవ్యాధులు కల్గును. లివరువచ్చినతర్వాత అదిపోగొట్టుకొనుటకుమందులువెతకుటకన్న బిడ్డల కజీర్ణము రాకుండ జేసికొనుటయే మంచిది. అందుకు

## బాలసఖి

వాడుడు. ఇది అజీర్ణము, ఆకలి కాకుండుట మలబద్ధము, పీటవలన కలుగు జలుబు, జ్వరము మొదలగు వ్యాధుల పోగొట్టి, బిడ్డలకు మంచిఅగ్ని, ఉత్సాహము, ఆరోగ్యము, బలము నొసంగును. సీసా 2—0—0

సి. ఆర్. గోపాల్ బ్రదర్సు,
ట్రంకురోడ్డు :: :: నెల్లూరు.



## యోగరత్నాకరము

ప్రథమ ద్వితీయ సంపుటములు 13—0—0
( ఖర్చులు ప్రత్యేకము )
గ్రంథములు దొరకుచోటు ;
పండిత యేటూరు శ్రీనివాసాచార్యులుగారు
ఆరోగ్యభవనం—దండువారిపేట, నెల్లూరు.
డాక్టర్ కింతంమెట్ల విష్ణువర్ధనరావుగారు,
గవర్నరుపేట బెజవాడ రోడ్డు.


# మూర్తిత్రయం: చతుష్టయం

కె. యల్. సింహా

త్రిపురకళాప్రజ్ఞులు 'శేరా శేరా....' అని యేనాడు వ్రాసిపెట్టారోగాని. మూటితోగూడిన వ్యవహారం చాలా అరుదుగానే అచ్చివచ్చింది.

బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులమధ్య 'సహకారం' లేదని నిరూపించే సంఘటనలనేకం. వారి హయాం అట్లావెలిగింది.

ఇక నవయుగపురాణంలో యుద్ధపురాణం ప్రధానమైనదిగదా.

యుద్ధపురాణమూర్తులు హిట్లర్, ముసోలినీ, టోజోలమధ్య మమైక్యత కుదరనందున, ఒకసమిష్టి ప్లాను లేనందున, వారివారిమధ్య పరస్పర అవిశ్వాస అనుమానములు వమయనందున ముగ్గురూ మూలపడిపోయారు. ఐపులేకుండా ఆకాశంలోనే కలిసిపోయారు. (టోజో మాత్రం కలియనున్నాడులెండి)

మైత్రపురాణ మూర్తిత్రయం చర్చిల్, స్టాలిన్, రూజ్వెల్టుల మధ్యమాత్రం ఏకత్వముందని యెవ్వరైన అనగలరా? రెండవరంగం తెరుస్తామని మాటయిచ్చిన యేదాదికిగాని పశ్చిమరంగం ప్రారంభించకపోవటం ఒక్కటీ చాలదూ 'ఏకత్వంలోని భిన్నత్వమే' మైత్రపురాణ మూర్తిత్రయమునదనుటకు?

| | |
|---|---|
| పురాణమూర్తిత్రయం : | బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు. |
| యుద్ధపురాణ మూర్తిత్రయం : | హిట్లర్, ముసోలినీ, టోజోలు. |
| మిత్ర మూర్తిత్రయం : | రూజ్వెల్ట్, చర్చిల్, స్టాలిన్లు. |
| విగ్రహత్రయం : | ట్రూమన్, అట్లీ, స్టాలిన్లు. |
| అజేయ వీరత్రయం : | షానవాజ్, ధిల్లాన్, సెహగాల్లు. |
| క్రాంతి కాంతాత్రయం : | అరుణ, కెప్టెన్లక్ష్మి, విజయలక్ష్మి. |
| సంధి మూర్తిత్రయం : | లారెన్స్, అలెగ్జాండర్, క్రిప్స్లు. |

విగ్రహ పురాణ మూర్తిత్రయం అట్లీ, ట్రూమన్, స్టాలిన్ల మధ్య యిపుడు వచ్చిగడ్డియే భగ్గున మండుతున్నదిగదా.

త్రయమునకెక్కడా అచ్చిరాలేదన్నమాటే. మూడు....ముక్కచెక్కలన్నమాటే.

కాని నవయుగంలో.... ఈ స్వేచ్ఛాయుగంలో.... అచ్చివచ్చు మూర్తిత్రయమునే బంగారుపంటలు దునియందే గాంచనగును.

విజయ దుందుభిని మ్రోగించిన ఆజాద్ హింద్ విప్లవమూర్తిత్రయం షానవాజ్, సెహగాల్, ధిల్లాన్లు, క్రాంతికాంతాత్రయం అరుణ, కెప్టెన్లక్ష్మి, విజయలక్ష్ములకీ జీవగడ్డయే నెరవయ్యె. ఈ రత్నగర్భనిమయందు మూర్తిత్రయమునకు అపజయ ముండరాదని అందరం ఆశించుదాం.

తెల్లత్రయమైనను, యీ నేలపై కాలిడినపుడు పరాభవముండరాదని తలంచుదాం.

నేనొక్కడనేగాదు, గాంధిమహాత్ముడన్నట్లు పదివురు ఆశావాదులున్నారీసారి. 'పదుగురాడుమాట పాడియైధరజెల్లుగాక'యని ఆశిద్దాం.

అమాత్యత్రయ రాయబారము విఫలము గాకుండుగాకయని కోరుకుందాం. ఆగస్టు ప్రజాయుద్ధనంతరం, వరుసగాలిదుమువచ్చిన మూర్తిత్రయ సంధిరాయబారంగదామరి.

'అక్కరవచ్చినపుడుగాని బ్రిటన్ మెట్టుదిగదు' అని 'నేటిచరిత్ర'లో పార్ ట్రెస్ప్ వ్రాసిపెట్టారు.

ఇండియానేస్తం ఇపుడు అంతర్జాతీయంగా, (తన సామ్రాజ్యరాజకీయములకైనగానిండి) బ్రిటన్కు అవసరమైంది.

అందుచే యీ అమాత్యత్రయం దిగుమతైంది.

త్రయమైతే, అదాదాసుగతపరితమే సంభవించునేమోయని వెరగందిగాబోలు, అట్లీప్రధాని వాళ్లతోపాటుగా వేవెల్ను జతచేశారు.

మూర్తిత్రయమిట్లా చతుష్టయమైంది.

ఐతే 'దుష్ట చతుష్టయం' కాకుండా తెయ్యమ్మా "వ్యయా"

## సేద్యవృత్తి.

—కోట సోదరకవులు.

కను విరాడంబర మగు, నే కాలమందు
మూంకారణమైనది, ముక్తికరము,
అన్ని వృత్తుల మేల్పంతి యెన్నగలుల,
హలము లేదట్టై. ఐం దేవు, దంతవారు.
గుణము, పాలు, లాంగలము,
గుర్వైరి మున్నగు సాధనంబులగొని వ్యవసాయవృత్తి
కమకూలముగా విలకీపు గొప్పదనము గరిగింప, నక్కా సముదాయము
వీక యొసంగు ధాత్రిః ప్రముక్కువ భగవంతుడిచ్చినె యభీష్టము
మొదైమువారికేకదా.
భరత మాతకు ప్రియమున బరగు నెట్టి,
రాట్నపుం బరిశ్రమముతో రావిదేది?
ఇట్టి మంత్ర మాప్ర క్రియ నెఱుగ లేక
బ్రతుకుచుంటిమి యజ్ఞానవశత మనము.
కర్షక ప్రబోధమునుండి.

## జిన్నా భారతీయుడు కాడట

నేను భారతీయుడను గాను. మహమ్మదీయులు హిందువులమధ్య విశిష్టమైన భేదములుండటయేగాక, విరోధభావముగూడ వుంది. మేము కలిసివుండటానికి సుతరాము అంగీకరించము" అని జనాబ్ జిన్నా న్యూస్ క్రానికల్ పత్రిక విదేశాంగ సంపాదకుడు నార్మన్ క్లిఫ్తో ఢిల్లీలో అన్నారట.

భళిరా....నీ మహిమ!

## పంచాఙ్గము

[3-వ పేజి కొరవ]

దాయకుడేగాన శని అతిచారగ్రహము అగుటవలన పాపఫలప్రదము. యీపాపఫలము చైత్రాది కార్తిక మాసమువరకు చోర రోగాగ్ని మారీమహాద్యాది రోగ అల్పాయువు భూకంపా ద్యుపద్రవములు కల్గును. మార్గశీర్షాది ఫాల్గుణమాసమువరకు శుభ ఫలము. ప్రజలకు సౌఖ్యము. స్వస్థత,ఆరోగ్యము, శుభకార్యములు అధికముగజరుగును. హర్షాతి[illegible] ప్రశాంతము ఇత్యాది శుభఫలాధిక్యములు జరుగును. 14-6-46, 8-12-46 తేదీలలో సంపూర్ణ చంద్ర గ్రహణములు సర్వజనదృగ్గోచరమగును 17-10-46 మొదలు 15—11—46 వరకు గురుమౌఢ్యము. 12-11-46 మొదలు 23-11-46 వరకు శుక్రమౌఢ్యము. 20-8-46 కావేరిపుష్కరము. 3 తూముల వర్షము తూమెనిగాలియుగ్గి పూర్వాపరసస్యముల కన్న పుర్వసస్యాభివృద్ధియై పంటలు 8 వీసములు ఫలించును.

స్వస్తి సర్వేషాం సమ్మంగళానిభవంతు.


## అప్పుడప్పుడు కొత్తస్టాకు

ఖద్దరుసిల్కులో: షర్టింగులు - చీరెలు
పొందూరులో: కండువాలు - ధోవతులు
అన్ని వస్త్రాలు
ఉగాదినుండి
మారిపోయే నాగరికతననుసరించి తెచ్చాము
ఒకసారి రండేమి,

## శుద్ధ ఖద్దరు వస్త్రాలయం

( వినాయకసినిమా ఎదుట )

ప్రొప్రయిటరు: సాధు సుబ్బరాయుడు.
ట్రంకురోడ్డు, నెల్లూరు.



Trade Mark



Mark of Purity & Quantity

BHRINGAMALAKA THYLAM

*An ideal hair tonic prevents all eye complaints.*

KSHEERA BALA (External)

*For all affections of the Nervous System,*

MAHA THRIPHALADI THYLAM

*For blood pressure, brainfag Insominia etc.,*

KALPASHRAMAM :: NELLORE



డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.



డాక్టర్ పెంచల్స్

చర్మరంజన్

(రిజిస్టర్డు)

చర్మరోగములకు

చర్మరంజన్ డిపో నెల్లూరు.


## 'సత్యాగ్రహి'

ఆచార్య ఆత్రేయ.*

[ఆగస్టు తీర్మానము, నాయకులనిర్బంధము, అల్లకల్లోలాలు, ఆగాఖాను భవనంలో మహాత్ముని ఉపవాసదీక్ష కథావస్తువుగాగల పద్యకావ్యంలో ఒకభాగం మాత్రం ఇది.]

దారుణ దాస్యబంధన వి
　　దారణ కంకణధారులైన ఓ
భారత వీరులారా! ఇక
　　పై నిదురింపగరాదు. ఘోరహిం
సారతి నోరువిప్పినది
　　సర్వవినాశన భీకరాకృతిగా
జారిన గుండెలూర్చినది
　　సత్యమహోమయ దీనభావమై.

నేరు విశృంఖలమ్ములయి
　　విక్కెడి రాజ్యములెల్ల వంగర
క్రీత సహార మర్త్యశవ
　　కిల్బిష నీమల కట్టుకొన్న వా
పాదు స్వతంత్ర సౌధముల
　　భారతభూమి యొకండహింసయే
తోడయునిల్చి, గెల్చి, ధృతి
　　తోవతితోర్వి సముద్ధరింపగా.

సకలసాగర తటముల సైకతాలు
పులవలె ఖగోళముల సంఖ్యములుగగలవు
విశ్వమిది, దానిదృష్టిని విజయనగర
రాజ్యమేగా గడ్డియే నొక్క రహినెపూగు!

కాల నిర్ఝరవేగ విఘాతమునకు
చెదరిపోనట్లు చరితలో చెక్కుబడిన
బ్రదుకులన్నియు ధర్మంపు దాటకదలి
అలసిమృత్యువుఒడిలోన సొలసినవియె!

మరణమన భీతి, బ్రదుకన మానలేని
తీపి, విశ్వస్వరూపమ్ము తెలియనట్టి
వారికగు, తన్నుమరచి విశ్వాన కలియ
చావుబ్రతుకులు రెండును సమములగును

ఒకట హింసా ప్రపూర్ణమై సకలజగతి
నెత్తుట తలమున్కలుగాగ విరిపి, ఒకట
శాంతి మాటలు వల్లివేషాలె కావె!
నేడ మెరిసింది శేవియల్ వేశ్యవరుసె!

మనది సత్యాగ్రహంపు సమర మహింస
కఱకుదాయుని ఖడ్గమ్ము, కవచమభిల
మానవప్రేమ, త్యాగమే మనకు దావ
దాట, మనశక్తి నెదురేదు సటులేదు!

సగము శతాబ్దమే వయసు
　　సాగిన సంస్థ నిరాయుధమ్ముగా
మగటిమి వేళ్లదాకిన అ
　　మానుష పాలనతోటి పోరికి
దిగెను. జయమ్ము యేకినను
　　తీపపు ధర్మముదేశవెట్టి అ
దిగుడు తలంగి శాంతి మెన
　　దీక్షన సైతిక శస్త్రమూనుడీ!

బ్రదికినచో స్వరాజ్యవిభ
　　వ ప్రదితోజ్వల దివ్యధారతి
బ్రదుకుడు, లేనిచో కదన
　　రంగమె నాక కవాటమౌను, మీ
కిదికడసారిపోరు, మృతి
　　యెన్నడు తప్పని దువ్వు, ఇంతగా
నెదిగిన దాస్యపాపము స
　　హింపగరాదు మనుష్యజాతికి.

---

## స్వేచ్ఛాగానము.

శ్రీదేవులపల్లి కృష్ణశాస్త్రి.

తిమిరలత తారకా కుసుమములఁ దాల్పఁ
గర్భాశ వెలయు నవజీవకళలఁ దేజ
మ్మోదు మొక చివురులెత్తి మురువుమాప
జగమునింద స్వేచ్ఛాగాన ఘురుల నింతు.
క్రౌర్య కౌటిల్య కల్పిత కఠిన దాస్య
శృంఖలములు తమంతనె చెదరిపోవ
గగనతలము మాఱ్మ్రోఁగగఁ గంఠ మెత్తి
జగమునింద స్వేచ్ఛాగాన ఘురుల నింతు.

(కృష్ణపక్షమునుండి)


8600 కేసులు నయమైనవి

టాన్సినాల్




కత్తి కోతలేని మందు

40 రోజులకు రు 9. 20 రోజులకు రు 5.

టాన్సినాల్ అన్ని మందులషాపుల్లో

అమ్మబడును.

టాన్సినాల్ లేబరేటరీ

68, గోవిందప్పనాయకన్‌వీధి, జి.టి. మద్రాసు.



### నెల్లూరు ప్రజలకు హెచ్చరిక

అయ్యలారా!

బలవర్ధకమును సమస్త వ్యాధిహరమును అగు మా ఆనంద సుధయు, మా ప్రసిద్ధ సమస్తాయుర్వేదౌషధములను C. R. గోపాల్ బ్రదర్సు- ట్రంకు రోడ్డు నెల్లూరు. వారివద్ద విరివిగా అందరికిని అందుబాటులో నుండునట్లు ఏర్పాటుచేసితిమని సంతోషముగా హెచ్చరించదమైనది,

ఇట్లు, విధేయుడు,

డాక్టర్

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి అద్ సన్సు,

1-1-46 .... రాజమంద్రి



# చమ్రియా వారి ఉగాది కానుక

K. L. V. వసంత
శ్రీమతి మాలతి
హొన్నప్ప భాగవతర్
నటించిన
మాడరన్ థియేటర్సువారి

## "సుభద్రా పరిణయము"

(తమిళం)

★

| | |
|---|---|
| బెజవాడ | శ్రీ మారుతీ |
| చిత్తూరు | శ్రీ గురునాథ్ |
| ఏలూరు | శ్రీ కేసరి |
| సికింద్రాబాద్ | శ్రీ విష్ణుటూరింగ్ |
| రాజమండ్రి | శ్రీ కృష్ణా |



K. L. V. వసంత

1946-వ సంవత్సరపు ఉత్తమ చిత్రం - చమ్రియా రిలీస్

నేనే ప్రభుత్వాధిపతినైతే

కోలనార్

# ఆచరణలో కాంగ్రెస్ ఎన్నికలప్రణాళిక

ఏ 'క్విట్ ఇండియా' ఉద్యమశక్తి నాకీ ప్రభుత్వాధిపత్య మొసంగినదో, ఆ క్విట్ ఇండియా బలముతో అన్ని జైళ్లగేట్లను ఒక్కసారిగ తెరచి, రాజకీయ ఖైదీలందరను విడుదలచేస్తా. క్విట్ ఇండియా విప్లవ కాలమందు వ్యష్టిగాను, సమిష్టిగాను ప్రజలవద్దనుండి వసూలుచేసిన జరిమానాల మొత్తములను వాపసు చేసివేస్తాను.

ప్రజలకు ప్రమాదసూచకమైన పోలీసు 'మెర్ర టుర్బను' తొలగించేసి, వాటిబదులు అహింసా రాజ్య స్థాపనకు సూచనగా, తెల్లటోపీలు పోలీసుల తలపై తెక్కిస్తా. ఆ తెల్లటోపీలుగూడా కాంగ్రెసు గాంధి టోపీలవలెగాక, ఆజాద్ హింద్ మృతవీరుల సంస్మరణ సూచకముగా, ఆజాద్ హింద్ నేతాజీ టోపీ పక్కన వుండాలనికానిస్తా. పోలీసుల కాకియూనిఫారమ్ తొలగించి, జాతీయపతాకలోని మిగత రెండు రంగులలో ఒకదైనవారిందరంగునిక్కరు, ఆకుపచ్చ చొక్కాను యూనిఫారముగా నిర్ణయిస్తాను. ఈ విప్లవాత్మకమైన మార్పుకు బ్రిటిష్‌వైస్రాయిఇవ్వగించక పోవచ్చు. గాని విరంతుకాతికారంపోయి, ప్రజాప్రభుత్వం వచ్చిందని ప్రజలు విశ్వసించాలంటే, యీ మార్పు జరిగితీరాలని నాశక్తికొలదివాదిస్తా. మంచి తనముమీద వప్పించుటకే ప్రయత్నిస్తా. అంగీకరిస్తే సరి. లేకుంటే నాప్రజాబలమే నాకు అండయై, నాచే యీమార్పు చేయించుతుందని హెచ్చరిస్తా. క్రమబద్ధమైన ప్రజాబల సహాయమునకై విజ్ఞప్తిచేస్తా. అంతటితో పోలీసు డ్రెస్సుమార్పుకు వైస్రాయి అడ్డగించుట మానుకొనుననియే తలంచెద. ఈవిధముగ పోలీస్‌డ్రస్సు మార్చినవిమ్మట, ఆగష్టు పోలీసుదౌష్ట్యములను, పేరు పేరున బహిరంగముగనే పేర్కొని, దుష్టుల మందలించుతా. దౌష్ట్యములు జరిపినవారు, వ్రాతపూర్వక క్షమార్పణమును నాప్రభుత్వానికిస్తూ, దానినే ఆయాప్రాంతీయ కాంగ్రెస్ వర్కర్లందరిని సమావేశపరచి, వారికొక బహుమహూర్తమున చదివి వినిపించవలెనని ఆదేశిస్తా.

ఇదంతాగూడ నేను ప్రభుత్వాధిపతినైన ఒకపక్షం రోజులలోనే జరిగిపోవాలి. కాన యీవిషయమై అవసర సహాయ, సంహాల నొసంగమని రాష్ట్రీ కాంగ్రెస్ సంఘములకు విజ్ఞప్తిచేస్తా. మూడు రాష్ట్రీకాంగ్రెసు సంఘముల అర్యక్షు, కార్యదర్శులను 'అనధికార సంహారదారులు'గా యేరుకుంటా.

ఆ వెనువెంటనే జమీందారీల నన్నింటిని రద్దుచేస్తూ, ఒకశాసనం తీసుకవస్తా. జమీందారులకు పరిహార మొసంగరాదనేవారనేకులున్నారు. వారికోర్కె మన్నసీయము గాకపోదు. గాని సంపూర్ణ స్వరాజ్య సంపాదనమునకై దేశంలోని అన్నివర్గములను కూడగట్టుకొని రావలసిన జాతీయదార్యత నాపైనున్నది గాన, పదిసంవత్సరముల భూమిశిస్తును (1802 నాటి శిస్తుకు ఐదురెట్ల మొత్తమును) పరిహారముక్రింద నొసంగుతూ రద్దుపరుస్తా జమీందారీలను.

మరొక క్లాజులో—ఏ జమీందారుకుగూడ స్వంత కమతం భూములు 100 యకరాలకు మించి వుండరాదని చెప్తా. అంతకు పైనున్న భూములను ప్రభుత్వం స్వాధీనపరచుకొనుటకు అధికారముంచెద.

జమీందారులకిచ్చే పరిహారమును నగదు రూపమున ఏ జమీందారుకును ఇరువదివేల రూపాయలకు మించకుండాయిస్తూ, మిగతా మొత్తముకు 60 సంవత్సర వాయిదాలలో తీర్చేషరతుపై ప్రభుత్వ ఋణపత్రములను (3% వడ్డీపై) యిస్తాను.

ఇట్లు జమీందారులకు పరిహారమొసంగి తొంగించిన అనంతరం, 'భూమి విభజనకు గడంగెద.

ఏ రైతుకుగూడ (జమీందారీగాని, రైత్వారీ గాని ఇనాందారీగాని) 100 యకరములకుమించి భూమి వుండరాదని. అట్లుండేట్లయితే, 100 యకరాల భూమిమాత్రం ఆ అసామికి వదలి, మిగతా భూమిని నాప్రభుత్వంవశపరచుకొనేట్లుగాకానిస్తా. ఇట్లు వశపరచుకొన్న భూమిని, ప్రభుత్వసమిష్టివ్యవసాయ క్షేత్రములుగా మార్చుటకు వీలుగా, కొమందులభూమి పట్టాలమార్పుచేయు అధికారం నాప్రభుత్వం చేతిలో వుంచుకొని, స్థానిక రైతు-కూలీ నాయకుల సంహా సంప్రతింపులపై చిన్నచిన్న ఖండములుగావుండు ఆ భూములను, మారకంపద్ధతిపై, ఒకే పెద్దఖండంగా మార్చి, ఆయా వూళ్ళలోని భూమిలేని వ్యవసాయ కూలీల సహకారసంఘములకు శాశ్వత విరాయితీకి యిస్తాను.

ప్రతి జమీందారీలోను బంజరుగా పడివున్న వేలాది యకరాలనుగూడ సహకార కమతములుగా, భూమిలేని వ్యవసాయకూలీలకు శాశ్వత జిరాయితీకిచ్చి, ఆభూమిని సాగుకు తెచ్చేందుకవసరమైన సహాయము, మద్దతునిస్తా.

ముందు యీపనులు చేసిగాని, యితర పనుల నెత్తుకోను. రైతు, కూలీ ప్రజలే కాంగ్రెసుకు అండ కాంగ్రెసు రైతు, కూలీప్రజలదేగదా?

---

## స్వయంనిర్ణయ చికిత్స

[ 7 వ పేజీ కొరవ ]

అబ్రహం లింకన్ ప్రాణమిచ్చి అమెరికా ఏకత్వాన్ని కాపాడబట్టి, అది వర్ధిల్లింది. బ్రిటన్- అమెరికాలనే సామ్రాజ్యచోరులు స్వయంగా నిర్ణయించి, విభజించి యూరపును ముక్కలు చింపిన విస్తరిచేసినారు. ఏమూల గొర్దును అమూల హిట్లర్‌మృగం కబళించింది. స్వస్తికస్థానే ఇపుడు సుత్తి కొడవలి చేత మధ్య ప్రాచ్యయూరప్ ఖండం చిక్కిపోయింది.

ఇంతకూ తెల్సుకోవలసినసంగతి ఒకటి. రాష్ట్రం వేరు, రాజ్యంవేరు. ఒకేరాజ్యంలోవుండి, ఏకప్రభుత్వంక్రింద, ఇష్టంవచ్చినన్ని, వీలుకలిగినన్ని రాష్ట్రీ విభజనలు చేయండి. (ఉదా: సింధు, ఒరిస్సా; త్వరలో కన్నడ, ఆంధ్ర ఇత్యాది) తగవులేదు.

వేరేరాజ్యం, స్వతంత్రప్రభుత్వం రెండవది ఒకే దేశంలోవుంటే—ఒకటి అమెరికాలో, యింకొకటి రష్యాలో (చైనాలోవలె) రాయబారాలు నడిపిస్తే, మనం చిక్కునపడతాము. అంతఃకలహం బదులు అంతఃకల్లోలం వ్యాపిస్తుంది.

అందువల్లనే బుద్ధిమంతులెవ్వరూ ఏకదేశానికి ఏక రాజ్యాన్నే కోరుకుంటారు.

* * *

మిత్రరాజ్యసమితిలో రష్యా కొత్తగా రెండుస్థానాలను సంపాదించినసంగతి మనమెరుగుదుము. అది 'పాకిస్తానీయం' ఫలితంగా జరిగిందని రష్యాద్వేషులు దుష్ప్రచారం సాగించారుకూడా. అదివుత్తమాట.

జరిగినసంగతియిది:- బ్రిటన్ తన అధినివేశాల, సామ్రాజ్యదేశాలవోట్లను ఏడింటిని మిత్రరాజ్యసమితిలో సంపాదించగల్గింది. దానికి విరుగుడుగా కనీసం మరిరెండువోట్లయినా సంపాదించాలని రష్యా పట్టుపట్టింది. రష్యా పెద్దదేశం, గొప్ప భూఖండంగనక, ఇంతటికీ ఒకేవోటా? అని గడబిడచేసి ఒకతమాషా చేసింది. ఆదివరకు మాస్కోలోని కేంద్ర సైనిక కార్యాలయానికి, కేంద్ర విదేశాంగ కార్యాలయానికి శాఖలుగా యూక్రేన్, వైట్‌రష్యా రాష్ట్రీ కార్యాలయాలు వుంటూవుండినవి. వెంటనే మాస్కోలోని కేంద్రకార్యాలయాన్ని అంతర్‌రాష్ట్రీయ కార్యాలయంగా మార్చివేశారు. రాష్ట్రాల కార్యాలయాలు 'స్వతంత్ర మైనవని ప్రకటించారు. అనగా అడనంగాటుదొరికే 'స్వతంత్రాస్థితి' రెండురాష్ట్రాలకొచ్చింది. ఆ రెండువోట్లు రష్యాకచ్చినవి. రాష్ట్రాలు వేరుగానుండా, కేంద్రంలో అంతర్‌రాష్ట్రీయ కార్యాలయంవున్నది.

అంతేగాక రాష్ట్రానికీ కేంద్రానికీ తగాదావస్తే, కేంద్రంమాటే ఆఖరవితెప్పే రష్యా రాజ్యాంగచట్టంలో 30 వ అంశం వుంటూనేవుంది.

---


## ఫేమస్ ఫిలిమ్సు సర్క్యూట్

నెల్లూరు

★

### నూతన చిత్రాలు

జగన్మణివారి

**నారద - నారది** (తెలుగు)

సూరిబాబు, ఉమామహేశ్వరరావు, లింగమూర్తి, లక్ష్మీరాజ్యం — సౌదామిని — చంద్రకళ.

**6-4-46 నుండి**

బెజవాడ : శ్రీ దుర్గాకళామందిరం

తెనాలి : శ్రీ సత్యనారాయణటాకీస్

ఏలూరు : శ్రీ పాండురంగ టాకీస్

రాజమండ్రి: శ్రీ రామా టాకీస్

కాకినాడ : శ్రీ సినిమా మెజస్టిక్

●

**చాంపియా** (హిందీ)

బేగం ప్యారా, దీక్షిత్, ప్రతిమదాస్‌గుప్త.

**12-4-46 నుంచి**

బెజవాడ : లీలామహల్‌లో

●

త్వరలో

**మేఘ్‌దూత్** (హిందీ)

లీలాదేశాయి, సాహూమోడక్

●

**నలదమయంతి** (హిందీ)

పృథ్వీరాజ్, త్రిలోక్‌కపూర్, శోభనాసమర్థ్

●

**భాయ్** (హిందీ)

మనోరమ, రాధారాణి, జాహూర్‌రాజా

●

**అర్ధనారి** (అరవము)

ఎం. వి. రాజమ్మ, చిన్నప్ప, సరోజ

**Famous Films Circuit,**

NELLORE BEZWADA GUNTAKAL


Edited, Printed and Published by N. V. Rama Naidu, at the Zamin Ryot Power Press, Danduvari Street, Nellore.